2363



శ్రీ

ప్రబోధిని.

శ్రీ కృష్ణా, గుంటూరుమండల విశ్వబ్రాహ్మణ
సమాజ పక్షమున ప్రకటింపఁబడు మాసపత్రిక.

ఇందు, నీతి,మత,సంస్కారణ,భాషా, శిల్పవిషయములు చర్చింపఁబడును.

సంపుటము. 7. } గుంటూరుజిల్లా,దుగ్గిరాల, ఏప్రియల్ 1915. } సంచిక. 4.

విపరీత వివాహములు.



బ్రాహ్మము, ప్రాజాపత్యము, ఆర్షము, దైవము, గాంధర్వము, ఆసురము రాక్షసము, పైశాచము అని వివాహములు ఎనిమిదివిధములుగా భాగింపఁబడిన[illegible] అందు బ్రాహ్మవివాహ మొత్తమమనియు, మొత్తముమీద మనస్సుచేతను [illegible]పులచేతను పరస్పర మాకర్షింపఁబడు స్త్రీపురుషులకు వివాహము చేయుట [illegible]లనియు ధర్మశా[illegible]ములు నుడువుచున్నవి. అష్టవిధ వివాహములలో గాం[illegible]ర్వము, ఆసురము, రాక్షసము లధమములనియు, పైశాచ మధమాధమం బని [illegible]యుం దెలుపబడుటయేగాక చంద్రగుప్తునికాలమున నీ వివాహములకు విష్ణో[illegible]కూడ విధింపఁబడెను. కన్యకు సమ్మతిలేకయే [illegible]బడి స్వాధీనపఱచుకొ[illegible] పైశాచమును ధర్మశాస్త్రకారులు వివాహవి[illegible] చేర్చినందులకు [illegible] [illegible]లు శంకించుచున్నారు.

...చరిత్ర వివాహములు.

...గతుల నడచుచున్నవి. ప్రస్తుతము జరుగుచు
...విధ వివాహములలో దేనియందును చేరకున్నవి
...కనుపించుట లేదు. ప్రాజాపత్యముకూడ నరు
...గోవుల నిచ్చుటకు మారుగా నొకటి రెండువగ
వలసినందున నార్ష మదృశ్యమైనది. యజ్ఞయ...
...ాలు నశించినవి. పసికూనలకు వివాహము చేయు
వివాహము గాలిలో గలసినది. కన్యావిక్రయము
...మనcబడుటవలన గాకున్నను వరశుల్కముల...
ముకూడ వాసికెక్కినది. యుద్ధమువలన గాకున్న...
...క్క బంధువుల నోడించి కన్యనెత్తుకొని పోవుట
...జనకులు సూత్రవిసర్జన చేసి మరల వివాహము
వివాహములును క్షీణించుచున్నవి. ప్రస్తుతము వి...
యభిప్రాయములతో పనిలేక జరుపcబడుటవల
...త్తుచున్నది గాని కన్యయొక్క బంధువులా మోద
దాచుకొనుచున్నది.

ల కాలు నెలలు మొదలు పది సంవత్సరములు ...
...వి. వివాహ సమయమున వధువు వరుని సా...
మంగళక్రియలను స్వయముగాc జేయుట కశక్త...
...హ వేదికయందు సరిగా కూర్చుండ జాలకున్న
, బట్ట కట్టుకొనc జాలకున్నను, వరుని తిట్టి
...నగుమవటరాని యని చూవరులు ప్రక్కలుబ్బ...
లుకుచున్నను, బాల్యవివాహములు జరుగుచునే ...
...ుcడు పసివానికై సూత్రధారణ చేయcజాలకున్న...
నువ్వుపై దూలిపడి ఎట్లనో సూత్రధారణ చేయుదు...
... వనీయము వయో విచారణ లేకుండుట ...
...త్రతయు అష్టవిధ వివాహములయొక్క విధి వి...

ఆంధ్ర యువతీ [illegible]

పరిబోధిని.

చాణక్యుని అర్థశాస్త్ర శిక్షాస్మృతివలన శుద్ధచరిత్ర లేని క[illegible]ంప వలసిన వరునకు జరిమానాగా కన్యతండ్రి వరునకు 'శుల్క-[illegible] యునని తెలియుచున్నది. రజస్వలానంతర వివాహములు కట్టిపెట్టి ప్రస్తుతము ముక్కు-పచ్చలారని బిడ్డలకు వివాహము చేయుచున్నను వరునకు శుల్క-మిచ్చి తండ్రులు తమ బిడ్డల చరిత్రము లపవిత్రములని యాక్షేప్య నంగీకరించుట మిగుల పరిహాసము. మిక్కిలి యవివేకము. త్రాగుబోతు మద్యపానమువలననో హృదయమెంత చెడుచున్నదనంత యున్మత్తుడై దురభ్యాసమున కంతలోగినట్లు మన దేశీయులు వరశుల్క-మువలన నెన్ని యాపదల నొందుచుండికో యింత బాగుగా నీ దురాచారమును తలదాల్చుచున్నారు. ఈ దురాచారము వివాహవిధులలో నగ్రస్థాన మలంకరించిన కొలది 'పులినిచూచి నక్క-వాతలు పెట్టుకొన్నట్టుల ధనికులను చూచి నిరుపేదలుసైత మిల్లువాకిలి నమ్మి శుల్క-మిచ్చుచున్నారు ధనికులు విద్వాంసులు యుద్యోగులు వీరు వారనక నందరును హేయమని తలచక శుల్క-ము నిచ్చుచుండుటవలననే హిందువులు గొఱ్ఱెలవంటివారని విదేశీయులు నుడువుచున్నారు. ధనాశ జ్ఞాననేత్రమున కడ్డుపడినకొలది సమాజములయందు పశుత్వ మెక్కు-వగుచున్నది. ఈమధ్య దివితాలూకాలో పెదమ్ముత్తేవియను గ్రామమున నొకవరుడు వరదక్షిణగా రెండువేలరూపాయలు చ[illegible]ంచినను భూమి చవిటిదనందున వివాహవేదికనుండి లేచివెళ్ళెనట! గుడి-వాడ తాలూకాలో నొకగ్రామమున వరునకు స్థిర చరాస్తులు కట్నమొసగినందున వధు వసహ్యముజెంది వరునితో గృహప్రవేశమునకు పోవ తిరస్కరించి వరుడే తాను చెప్పినచోట నుండవలెనని చెప్పినట్టుల తెలియుచున్నది తన కై కొనబడిన పశువు తాను చెప్పినచోట నుండవలయును గాని పశువువెంట తాను పోవుట అనగత్యమని వధువు భావము. వరునకు శుల్క-మిచ్చుట వధువు ల[illegible]చిత్యలని నేటి వనితను మనవారు గ్రహించకుండుట శోచనీయము.

[illegible] స్త్రీవిద్య ఇంచుక వ్యాపించుచున్నది. బాగుగా వ్యాపించుట కనేక[illegible]యత్నములు జరుగుచున్నవి. నరసాపురి తాలూకా భీ[illegible]ప్తి సంఘమువారి స్త్రీ[illegible] పోటీ పరీక్షవలన బాలికలకు తగపాటి బుద్ధిని కానమును లోకజ్ఞానము

ను నలపడుచున్నవి. విద్యాజ్ఞానము లభివృద్ధి జెందినకొలది వివాహములు పరిశుద్ధముగా నుండుటకు మారుగా విపరీతముగా నుండుట శోచనీయము. తల్లిదండ్రులు బాలికల యభీష్టమెఱుఁగియు వారి కిష్టములేని వరులకిచ్చి వివాహము చేయుచున్నారు. ఇష్టములేని కన్యను బలవంతముగా స్వాధీనపఱచుకొనునది పైశాచకమనియు, నది వివాహవిధులలో నధమ మనియు జెప్పఁబడెను. కన్యకు ఇష్టములేని వరునకు తల్లిదండ్రులు స్వయముగా నిచ్చునది ఎట్టివివాహమో శోచకున్నది. పైశాచకముకంటెను నధమమని చెప్పవలసినదే కదా, చంద్రగుప్తుని కాలమున పైశాచవివాహమునకు విమోచనము కలదు. అంతకంటెను అధమపద్ధతిని ప్రస్తుతము వివాహములు జరుపఁబడుట విపరీతమో, విషాదజనితమో, విచారదాయకమో, ఇంతకంటె సమాజము లధోగతియం దుండెనని చెప్పుటకు వేఱొండుమార్గము కలదో విచారింపుడు?

ఇంక ననేక విపరీతములు కలవు. ప్రతి మనుజుఁడును వివాహపాశములం దగుల్కొనుచుండును గావున వివాహములను సంస్కరించుట అత్యగత్యము. హీనకార్యము లెప్పుడును ప్రముఖు లాచరించుటచేతనే ప్రబలుచుండును. విద్యాధనములచేతను అధికారముచేతను అగ్రస్థాన మలంకరించువారును అగ్రజులును దురాచారములకు దూరులుగానున్న నవి సమాజముల నణఁగద్రొక్కఁజాలవు. ప్రముఖులారా! బాధ్యత మీమీదనున్నది. మీరీ దురాచారములకు దూరులై మీ బిడ్డల ప్రాణమానములను కాపాడుడు.

కీర్తిశేషులగు

హొసూరు మౌనప్పాచార్యులు, ఆదవాని.

గీ। సహజ గంభీరతయును ధైర్య సాహసంబు
కార్యశూరత క్షాత్ర దీక్షాభరంబు

కలిగి కుల గౌరవంబును నిలుపఁబోను
వాఁడు ఖండితుఁడైనను వాసిఁజెందునె॥

ప్రపంచమును వ్యాపించియున్న శీతోష్ణములే సృష్టికర్తయొక్క సంకల్ప వికల్పములు. ఈ సంకల్ప వికల్పముల వలననే సర్వము ప్రకాశించుట శమించుట సంభవించును. కావుననే సంఘ దేశాదులొకప్పుడు మహోన్నతదశయందుండుటయు, వేఱొకప్పు డధోగతిని నడచుటయు సంభవించును. ఒకప్పుడు మహోన్నతదశయందున్న కోటలు దుర్గములు దేవాలయములు శిథిలమై నామ మాత్రావశిష్టమై భూగతమై యుండును. కాని దూరదృష్టిగలవారికవి దమ పూర్వౌన్నత్యమును జూడసూపుచునే యుండును. నిర్జనప్రదేశములొకప్పుడు రమ్యహర్మ్యములతో వరలుచుండును. కాలమీశ్వరస్వరూపము. సంఘ దేశాదులను ప్రకాశింపఁజేయుటకై ఈశ్వరాంశ సంభూతులగు పురుషులు కాలమునకొక్కరు జనించుచుందురు. ప్రస్తుతము సాంఘికులలో పరాక్రమమును మాటలయందుగాక క్రియలయందు జూపు కార్యశూరులరుదుగా గలరు. ఈ సందర్భమున నీచరిత్రనాయకుఁడు మిగుల గణనీయుఁడు.

వీరి జన్మస్థానము ఆదోని అను ఆదవాణి ఇది గుంతకలునుండి వాడికి పోవు మార్గమున గుంతకలునకును చరిత్రాత్మకమగు రాయచూరునకును నడుమనున్నది. ఇది విశాలమగు పట్టణము. ఇది కేవల మాంధ్రదేశములో చేరియున్నను కర్ణాటదేశమునకు కడు సమీపమున నుండుటవలన నన్నిజాతులవారును తెలుగును కర్ణాటకమును సమముగా మాటాడుదురు. ఈపురమునందలి విశ్వబ్రాహ్మణు లందఱు నొక్కవీథినే నివసింతురు. ఈ గొప్పవీథిని ఇతరులనేకులు నివసించుచున్నను దీనిని విశ్వబ్రాహ్మణవీథియనియే చెప్పుచుందురు ఈవీథిలో నొకప్పుడు విశ్వబ్రాహ్మణులు తక్క తక్కినవారు దుస్సాహసులమై జఱుపుటకు వీలుండెడిది కాదు. ఈవీథిలో కాళమ్మగుడి అను కమఠేశ్వరాలయమునకు సమీపమున వీరిగృహము కలదు.

వీరు స్వర్గస్థులగువఱకు వయస్సు 53 సంవత్సరములు. గోత్రము సానగ తండ్రి వీరప్పగారు. తల్లి బసమ్మగారు. భార్యపేరు మహానక్క. ఈమె

ప్రస్తుతము జీవించియున్నది గాని సంతానము లేదు. సామాన్యభావశక్తి కలదు. వీరు నిరంతర ధర్మకార్యాసక్తులగుటచేతనో మరి యేకారణముచేతనో తెలియదు కాని తన ధనము లోకులపాలు గాకుండ దత్తపుత్త్రుని స్వీకరింపలేదు. సత్పురుషులకు జగమే కుటుంబమనియు, తన ధనబలములను సత్కార్యములకు వినియోగించుట పరమార్థమనియు, ఆరామము, కృతి, కూపము, మున్నగు సప్త సంతానములలో దేనిని కలిగియున్నను చాలుననియు, వీరు బాగుగా నమ్మియుండిరని తోచుచున్నది.

వీరు స్వభాషయగు తెలుగునందువలెనే కర్ణాటభాషయందును బాగుగ వ్రాయను చదువను నేర్చియుండిరి. వీరికి భాషలయందసాధారణ పాండిత్యము లేకున్నను విద్యాసక్తులును భక్తిపరాయణులునై సదా పురాణములను వినుచుందురు. విద్వాంసులను గౌరవించుటయందు బీదలనాదరించుటయందును లేదనుమాటలేక ననుదినము శక్త్యనుసారము పనిచేయుచుందురు. ఈపట్టణమున ప్రతిసంఘమున కొక దేవాలయము కలదు. విశ్వబ్రాహ్మణ సంఘమున కొక దేవాలయమును కట్టించుటకై సుమారు 20 సంవత్సరములనుండి ప్రయత్నముచేసి విశ్వబ్రాహ్మణ వీథిలో నొక గొప్ప దేవాలయమును కట్టించిరి. ఈ దేవాలయమున కమఠేశ్వరుడను కాళియు నుంచుటవలన కొందరు కమఠేశ్వరాలయమనియు, మరికొందరు కాళికమ్మగుడి యనియు చెప్పుదురు. ఈ దేవాలయము మిగుల బలిష్ఠముగ కట్టబడి యున్నది. ఇందొకచోట మధ్య సూర్యునితోడ నవగ్రహవిగ్రహములు కలవు. దక్షిణపుగోడకు లోపలిభాగమున ననేక విగ్రహములు కలవు. అందీశాన్యభాగమున నొకచోట చెట్టిదేవుడు కలడు. అన్నిజాతులవారును నీ దేవాలయమును సూర్యోదయ సూర్యాస్తమయములందు వచ్చి అన్ని విగ్రహములకు నమస్కరించును చెట్టిదేవుని చెంత చప్పట్లు చరచి నమస్కరింతురు. ఆలయమునడుమ నొక విశాల భాగము కలదు. దీని పైభాగమంతయు నిలువుటద్దముల తోడను, పలు విధములగు శిల్పకళల చిత్రపటములతోడను నలంకరింపబడి యున్నది. ఇచ్చోట తరుచుగా సభలు జరిపి, ఉపన్యాసములు, పురాణములు, గానసభలు, ప్ర

దర్శనములు, మున్నగువానితోడ కాలము గడపుచుండును. ఉత్సవాదులను జరుపుటకై నాలుగు సుందరమైన గొప్ప వాహనములు కలవు.

ఆదవానిలో విశ్వబ్రాహ్మణవీధి యనునది పడమరనుండి తూర్పునకు సుమారు అరమైలు పొడవుండును. ఈపురమునందలి విశ్వబ్రాహ్మణులకును లింగాయతులను శైవమతస్థులకును అనాదినుండి వైరము కలదు. అందువలన విశ్వబ్రాహ్మణులు తమ యుత్సవాదులను తమ వీధినే జరుపుటయు ఇతరుల యుత్సవాదులావీధిలో జరుపఁబడకుండుటయు వాడుకగా నుండెను. సృష్టిరంగ మనేకమార్పులు జెందుట సహజముగావున పట్టణము పెరుగజొచ్చెను. విశ్వబ్రాహ్మణవీధి తూర్పున కరమైలు పెరిగినందున వారది తమవీధిగా నెంచి తమ యుత్సవముతోడ సాగిపోజొచ్చిరి. క్రొత్తవీధి ఆగ్నేయముననున్న మరియొక వీధికిని ఎదురుగా నుండుటవలన శత్రువు లది తమవీధిగా నెంచి ఆ యుత్సవమున కడ్డమువచ్చిరి. క్రొత్తవీధి మాది మాదని ఇరుపక్షములవారును గంటలకొలది పోరాడిరి, వాగ్వాదమును విడచి క్రమముగా ముష్టియుద్ధమును చాలించి కర్రలను కత్తులను నుపయోగించిరి. ఆయుద్ధమునందు దెబ్బలుతగిలినవారిలో కూళ్లూరు బసప్పగారి శరీరమున నేటివరకును కత్తికాట్లు కాయలుకట్టికనఁబడుచున్నవి. క్రమముగా పోలీసువారిచే యుద్ధము నిలుపబడి ఉభయ పక్షములవారును అరెస్టుచేయఁబడిరి. విశ్వబ్రాహ్మణు లధికముగా గాయపడినందున లింగాయతులలో ననేకులు కఠినముగ దండింపఁబడిరి. పిమ్మట మానప్పాచార్యులు ఎక్కువ ప్రయత్నముచేసి దొరతనమువారిచే నుత్తరుపుపొంది పట్టణమునందలి అన్నివీథుల యందును యథేచ్ఛగ నుత్సవాదులను జరిపెను. శత్రువు లానూతనాచారమును విఘ్నముచేయుటకై చేయుప్రయత్నములు విఫలమైనకొలది వారి రోషానలము పెంపొందుచుండెను. ఆశకును అసంతృప్తికిని గమ్యస్థాన మొక్కటియగదా! వాదమాడునప్పుడోడిన వాఁడును గెలచినవాఁడును ఈతూరి లాభముకలుగుననియే ముందుకంటె మిడుచుండును. జయాపజయములు భగవంతుని అధీనమైయుండును. ఆతఁడు సర్వమునకు సాక్షీభూతముగా నుండునుగాని సాధువులకు తోడ్పడు

హానిగను త్యాగుల కష్టనష్టము హాయిగనునుండదు. సుఖదుఃఖములొకదానినొకటి వెంబడించునటుల నెచ్చోటికేగినను వైరివర్గముల వ్యతిరేక కార్యములొకదాని నొకటి వెంబడించుచునే యుండును కాని భేదరహితులగు ప్రాజ్ఞులకు మాత్ర మాద్విస్వభావము పరమానందము నిచ్చును. ఆదవాని కోటలో రెండు శిథిలమైయున్న దేవాలయములు కలవు. ఒకటి లింగాయతుల వీరభద్రాలయము, రెండవది విశ్వబ్రాహ్మణుల కాళమ్మగుడి ఇవి రెండును ఒకదాని కొకటి ప్రాకారములచే నంటియున్నవి. వీధి యుద్ధముముగిసినపిమ్మట లింగాయతులు వీరభద్రాలయమును బాగుచేయ నారంభించిరి. మానప్పాచార్యులు దాని నంటియున్న కాళమ్మదేవాలయమును బాగుచేయించ మొదలిడెను నాటినుండియు శత్రువుల రోషాగ్ని తీవ్రముగా ప్రజ్వరిల్లుచుండెను. మానప్పాచార్యులు కడు జాగరూకతతోడనే మెలగుచుండెను గాని సంవత్సరముక్రిందట ప్రమాదీచ సంవత్సర శ్రావణ బ॥ ౧ సోమవారం రాత్రి 8 గంటలకు నొంటరిగా కోటలోనుండి వచ్చుచుండ శత్రువులు సిరస్సుఖండించిరి.

కులమాత దీనదశయందుండవలసినంత కాలము శూరులు, విద్వాంసులు, స్వార్థత్యాగులు, పరోపకార పారీణులు, క్షాత్రవంతులు నగు పుత్రులను కోల్పోవుచుండును. పలుమతములు దేశాభివృద్ధికై ప్రజలను భిన్నరుచులచే బురికొల్పుచుండును. ఒకేమార్గము ననుసరింప నగత్యములేక ననేకమార్గములచే గమ్యస్థానమును జేరుట కవకాశ ముండుటచేతనే హిందూమత ముత్తమోత్తమ మనఁబడుచున్నది. ఏదేశమున నెన్నిమతములు పుట్టునో నాదేశమంత శీఘ్రముగ నభివృద్ధిజెందునని వివేకానందుఁడు మున్నగు మహాత్ములు నుడివియున్నారు. నీచమానవులు మాత్రమా యుత్తమభావమును గ్రహింపక ఒకమతమువారు వేఱొకమతమువారిని దూషించుచుందురు. మనుజులు పుట్టుటయు గిట్టుటయు సహజము, కాని వీరి స్వార్థత్యాగ సహజపరాక్రమాది గుణములు సాంఘికుల కాచరణీయ ధర్మముగా నుండవలయును.



అ॥ మరుప్రదేశమునందలి పుట్టకు పశ్చిమదిశయందు తెల్లని ములుమోదుగచెట్టుండెనేని దానికి దూర్పున నొకమూరదూరంబున (౭౦) పురుషులప్రమాణము ద్రవ్విన జలంబుండు.

42 ఆ॥వృ. శ్వేతాకంటకబహుళా
యత్రశమీదక్షిణేనతత్రపయః
నరపంచకసంయుతయా
సప్తత్యాహిర్నరార్ధేచ ॥౫౫॥

అ॥ మరుప్రదేశమునందు ముండ్లు మిక్కిలిగల తెల్లని జమ్మిచెట్టుండెనేని దానికి దక్షిణమున నైదుమూరల దూరమున (౭౫) పురుషుల ప్రమాణము ద్రవ్విన జలంబుండు-అండర్ధ పురుష ప్రమాణంబున సర్పంబునుండు.

43 ఆ॥వృ. మరుదేశేయచ్చిహ్నం
నజాంగళే తేనవారినిర్దేశ్యమ్
జంబూవేతసయాగే
యత్పురుషాస్తేమరాద్విగుణాః ॥౫౬॥

అ॥ నిర్జలప్రదేశంబులంగూర్చి పూర్వము జెప్పంబడిన చిహ్నంబులు గొండారణ్యంబుననుండెనేని నచట జెప్పంబడిన లోతునకు రెట్టింపులోతున జలంబుండునని యెఱుంగవలయు. నిట్లంతట దెలియందగు.

44 ఆ॥వృ. జంబూత్రివృతామూర్వా
శిశుమారీశారిబాశివాశ్యామా
వీరుధయోవారాహీ

జ్యోతిష్మతీచగరుడవేగా ॥౪౩॥

45 ఆ॥వృ. సూకరికామాషపర్ణ్యౌ
వ్యాఘ్రపదాశ్చేతియద్యహేర్నిలయే
వల్మీకాదుత్తరత
స్త్రిభిఃకరైస్త్రిపురుషేతోయమ్ ॥౪౪॥

తా॥ నేరేడుచెట్టు, తెల్లతెగడ, చాగచెట్టు, సుగంధిపాల, ఉత్తరిక, నల్లతెగడ, పాచితీగ, వెలుతురుచెట్టు, వరాహక్రాంతి, కారుమినుములు, ఇవిమొదలగువృక్షములును, గుల్మంబులును, పుట్టకు సమీపంబునుండిన నాపుట్టకు నుత్తరమున మూడుమూరల దూరంబున మూడు పురుషుల ప్రమాణముత్రవ్విన జలంబుండు.

46 ఆ॥వృ. ఏతదనూపేజాంగలభూమౌ
యదిపంచభిఃపురుషైః
ఏతైరేవనిమిత్తైర్మరుదేశే
సప్తభిఃకథయేత్ ॥౪౫॥

తా॥ పూర్వోక్తంబులగు నిర్జలదేశంబులయందు (౫) పురుషుల ప్రమాణంబునను, గొండారణ్యభూములయందు (౭) పురుషుల ప్రమాణంబునను జలంబుండు.

47 ఆ॥వృ. ఏకనిభాయత్రమహీ
తృణతరువల్మీకగుల్మపరిహీనా,
తస్యాంయత్రవికారో
భవతిధరిత్ర్యాఃజలంతత్ర ॥౫౦॥

అ॥ మరుప్రదేశమునందలి ఒకటేవర్ణముగల భూమియందు తృణములు, వృక్షములు, పుట్టలు, పొదరిండ్లు, ఇవి మొదలగునవిలేక నచట ఏమైన వికారంబగుబడెనేని నందుజలంబుండు.

ఆ॥వృ॥ యత్రస్నిగ్ధానిమ్నాసవాలుకా
48 సానునాదినీవాస్యాత్
తత్రార్ధపఞ్చకమితే
జలంభవేత్పంచభిర్యదివా ॥౯౧॥

అ॥ మెత్తనిభూమియు, పల్లంబులును, నిసుకయు, గంభీరధ్వనియు, నివిగల ప్రదేశమునందైదుపురుషుల ప్రమాణంబులోనను, నైదున్నరపురుష ప్రమాణంబునందైనను జలంబుండు

ఆ॥వృ॥ స్నిగ్ధతరూణాంయామ్యే
49 నరైశ్చతుర్భిర్జలం ప్రభూతం చ
తనుగహనేవావికృతే
యస్మిన్ స్తస్మిన్నపి వదేత్ ॥౯౨॥

అ॥ మరుప్రదేశమునందలి కోమలంబులగు వృక్షంబులకు దక్షిణంబున నాలుగు పురుషుల ప్రమాణము ప్రభూతజలంబుండు. మఱియు వికారంబులగు వృక్షసమూహంబున నొక్కటి నొక్కరంబగు వృక్షంబుండెనేనినందును పూర్వంబునవలెనే జలంబుండు.

50 ఆ॥వృ॥ కంటకితరూణాంయామ్యే
తత్రైశ్చతుర్భిర్జలం ప్రభూతంచ
నవాదేయాత్రైక...

సార్థేపురుషేంబుజాంగలానూపే ॥౯౩॥

అ॥ మరుప్రదేశంబున ముండ్లచెట్టుండెనేని వాటికి దక్షిణంబున (౪) పురుషులప్రమాణంబున జలంబుండు. మఱియు పల్లభూములయందు (౧౫) పురుషప్రమాణంబున జలంబుండు.

51 ఆ॥వృ. కీటాయత్రవిహీనా
విలయేబహూష్మాంబుత్రాపి
సమతేయద్యపిచరణా
క్రాంతాభూమిర్జలంతురీయేస్యాత్ ॥౯౪॥

అ॥ పురుగులులేకుండెడి భూమియందు, అడుగులుంచిన పల్లంబగుభూమియందును, త్రవ్విన నందు (౪) పురుషులప్రమాణంబున నుష్ణ్యంబగు జలంబుండు.

ఆ॥వృ. ఉష్ణదినే యది శీతో
52 శీతోష్ణాం భస్త్రిభిర్నరై స్సార్ధైః
ఇంద్రధను ర్మత్స్యోవా
వల్మీకో వాచతుర్హస్తాత్ ॥౯౫॥

అ॥ స్థలము ఉష్ణకాలమున శీతలముగను, శీతకాలమున నుష్ణంబుగను నుండునో నాస్థలనికటమున ఇంద్రధనుస్సుగాని మత్స్యంబుగాని వల్మీకంబుగాని యుండెనేని దానికి (౪) మూరలదూరమున (౩౫) పురుషప్రమాణమున ప్రవ్విన జలంబుండు

53 ఆ॥వృ. వల్మీకానాంపఙ్క్త్యాం
యద్యేకోభ్యుచ్ఛ్రితస్సిరాతదధః

శమ్యతి నరోహాతే వాసస్యాం
యస్యాంచ తత్రాంభః ॥౯౬॥

అ॥ పుట్టలమధ్య గొప్ప పుట్టయుండినను నాక్రింద జలం బుండు. మఱియు ననేక వృక్షములమధ్యనుండు వృక్షము శమ్యించియుండినను నచట ఏవృక్షము మొలవకయుండినను, పైరుపెట్టిన నందు మధ్య పైరు యెండినను నాక్రింద జలంబుండు

ఆ॥వృ. న్యగ్రోధపలాశోదుంబరై
స్సమేతైస్త్రిభిర్జలం తదధః
వటపిప్పల సమవాయే
తద్వద్వాచ్యం సిరాచోదక్ ॥౯౭॥

అ॥ ఏప్రదేశమున మఱ్ఱిచెట్టు మోదుగచెట్టు అత్తిచెట్టు ఇవి యొకటిగ చేరియుండునో నచట ద్రవ్విన జలంబుండు. మఱియు రావిచెట్టును మఱ్ఱిచెట్టును గలసియుండిన నాక్రింద ఉత్తరదిశనుండి ప్రవహించెడి జలనాడియుండు. ఇందు " త్రిభిఃసైరేభుదక్షత్రిసిరా బహుజలా భవేత్ " అను సారస్వతాచార్య కృత వ్యాఖ్యానరీతిని యెల్లెడల యుత్తరదిశయందు మూడుమూరలదూరమున ద్రవ్వవలయు.

ఆ॥వృ. సారస్వతేన మునినా
జలార్గళం యత్కృతంత దవలోక్య
ఆర్యాభిః కృతమేత
ద్వృత్తైరపి మానవం వక్ష్యే ॥౯౮॥

అ॥ ఇదివరకు సారస్వతమునిచే జెప్పంబడిన జలార్గళ శాస్త్రంబు

ను గాంచి దానిసారంబునెల్ల ఆర్యావృత్తంబులతో రచించితి. ఇక మనువుచే విరచింపబడిన జలార్గళశాస్త్రంబును వక్కాణించెద.

56 ఆ॥వృ. స్నిగ్ధా నతాః పాదపగుల్మవల్ల్యో
నిశ్ఛిద్రపత్రాశ్చ తత స్సిరాస్తి
పద్మక్షురోశీరకులాస్సగుంద్రాః
కాశాః కుశా వా నళికా నళో వా ॥౯౯॥

57 ఆ॥వృ. ఖర్జూర జంబ్వర్జున వేతసాస్స్యుః
క్షీరాన్వితా వా ద్రుమగుల్మవల్ల్యః
ఛత్రేభనాగాశ్శతపత్ర నీపా
స్స్యుర్నక్తమాలాశ్చ ససింధువారాః ॥౧౦౦॥

58 ఆ॥వృ. విభీతకో వా మదయంతికా వా
యత్రాస్తి తస్మిన్పురుషత్రయేంభః
స్యాత్పర్వతస్యోపరి పర్వతోన్య
స్తత్రాపి మూలే పురుషత్రయేంభః ॥౧౦౧॥

ఆ॥ మనోజ్ఞంబులగు వృక్షంబులు పొదరింట్లు తీగెలు దట్టంబులగు పత్రంబులతో గూడిన చెట్లు ఇవిగలచోట జలనాడి యుండును. మఱియు నేలతామర సీరుగొలిమిడి వట్టివేరు ప్రేంకణము గుండ్రరెల్లు దర్భ తుంగ బంటుకసువు ఖర్జూరము నేరేడు మద్ది నీరుపబ్బలి పాలచెట్లు పాలతీగెలు గొడుగుకసువు నాగదంతిచెట్టు తామర కడపచెట్టు కానుగ వావిలి తాండ్ర ముగచెట్టు ఇవి మొదలగు వృక్షంబులు పచ్చగ నుండుచోట్లను కొండమీఁద కొండయుండుస్థలంబునను మూఁడు పురుషుల ప్రమాణముదిగువ జలంబుండును.

59 ఆ॥వృ॥ ముంజానికాశైః కాశకుశైశ్చ యుక్తా
నీలా చ మృద్యత్ర సశర్కరా చ
తస్యాం ప్రభూతం సురసం చ తోయం
కృష్ణాథవా యత్ర చ రక్తమృద్వా ॥౧౦౨॥

అ॥ ముంజతృణములు రెల్లు కుశలు సన్నపురాళ్లతోఁ గూడిన నల్లనిమట్టి ఎఱ్ఱనిమట్టి వీటిలో దేనితోడనైనను గూడియుండు భూమి యందు త్రవ్విన దివ్యోదకంబు లుదయించు

60 ఆ॥వృ. సశర్కరా తామ్రమహీ కషాయం
క్షారం ధరిత్రీ కపిలా కరోతి
ఆపాండురాయాం లవణం ప్రదిష్టం
మిష్టం పయో నీలవసుంధరాయామ్ ॥౧౦౩॥

అ॥ సన్నపురాళ్లతోఁ గూడి యెఱ్ఱగనుండు భూమియందు జలంబులు వగరుగను కపిలవర్ణముగల భూమియందు కారముగను అతి యుప్పగను తెల్లని భూమియందొకింత యుప్పగను (నల్లనిభూమియం దొకింత) యుప్పగను నల్లని భూమియందు మధురంబుగను జలం బుండును.

61 ఆ॥వృ. శాకాశ్వకర్ణార్జున బిల్వసర్జా
శ్రీపర్ణ్యరిష్టాధవశింశపాశ్చ
ఛిద్రైశ్చపర్ణైర్ద్రుమ గుల్మ వల్ల్యో
రూక్షాశ్చ దూరేఽంబు నివేదయంతి ॥౧౦౪॥

అ॥ కాకోటి మద్ది వంకమద్ది మారేడు నెల్లి గుమ్ముడు వేప తెల్లపల్లి ధనము యిరుగుడు తిప్పతీగ పొన్నగంటి ఇవి మొదలగువృక్షంబులుండు స్థలంబునను జీర్ణంబయిన పర్ణంబులుండుచోట్లను బాత్తిగ జలంబుండదని నెరుంగవలయు.

ఆ॥వృ. సూర్యాగ్ని భస్మోష్ట్ర ఖరా సువర్ణా
యానిర్జలా సావసుధా ప్రదిష్టా ॥౧౫॥

అ॥ బాలసూర్యుని కాంతి అగ్ని భస్మము ఒంటె గాడిదె వీటి వర్ణముగల భూమియందును నుదకంబు లుదయింపదని యెఱుంగవలయు.

ఆ॥వృ. రక్తాంకురాః క్షీరయుతాః కరీరా
రక్తాధరాచే జ్జల మశ్మనోఽధః ॥౧౬॥

అ॥ ఎఱ్ఱగనుండు భూమియం దెఱ్ఱని చిగుళ్లతో గూడి పాలుకలిగియుండు వెణుతురుచెట్టుండెనేని నందు త్రవ్విన పాషాణంబును దానిక్రింద జలంబును నుండు

ఆ॥వృ. వైడూర్య ముద్గాంబుజ మేచకాభా
పాకోన్ముఖో దుంబర సన్నిభావా
భృంగాంజనా భా కపిలాథవాయా
జ్ఞేయాశిలా భూరి సమీపతోయా ॥౧౭॥

అ॥ ఏ ప్రదేశంబున వైడూర్యము పెసలు మేఘము దోరఅత్తికాయ నలుపు కపిలవర్ణము తుమ్మెద కాటుక వీటి వర్ణముగల ఱాళ్లుండునో నచట త్రవ్విన నందు మిగుల సమీపమున సమృద్ధిగ జలంబుండు.

(పూర్వ సంచికానుబంధము.)

పొడవును, లావును గలవాడు; అందమైనవాడు; ముఖ మెప్పుడును నవ్వుచుండును. వీనిని జూచినవా రెల్లరును ప్రేమింపుచుండిరి. ఇంతగా మన్ననల నందుచున్నను నతనికి గర్వ మేమాత్రమును లేకుండెను.

5. రాగలత:—అక్రూరుని రాజ్యమున మిక్కిలి సొగసగువారిలో రాగలతను మించినవారు లేరు. ఈమె రాజుయొక్క ముద్దులకూతురు. ఈమె తప్ప రాజునకు సంతానములేదు. చిన్నతనముననే రాగలతతల్లి మరణించినది. రాజు వయసున నున్నను తిరిగి పెండ్లిచేసికొనలేదు. రాగలతకు సౌందర్యమునకుదగిన వినయమును గలదు. సద్గుణముల నన్నింటిని ప్రోవుచేసి దేవుడామెయందుంచినాడు.

రాగలతకు రాజశేఖరునిపైన ప్రేమ గలిగినది. ఎల్లప్పుడును వాని రూపు వాని సుగుణములను దలంచుకొని యానందింపుచుండును.

ఒక్కనాడు రాజశేఖరుని తన మందిరమునకు బంపుమని జగజ్జెట్టి కామె వర్తమానముచేసెను. రాజశేఖరుడు ఆమె మందిరమునకు వచ్చి ఆమెముందట మోకరించి నిలచెను. వారి యిద్దరిరూపములను దమయందిడికొని అద్దములు సంతోషింపసాగెను.

“రాజపుత్రీ! నీకు శుభములు గల్గుగాక! జగజ్జెట్టి పంపగా వచ్చినాడను ఈ సేవకునివలన మీ కేమికోరెదరు?” అని రాజశేఖరు డడిగినాడు.

చాలదినములనుండి సాధనచేసి ప్రయత్నముచేత సిగ్గు నడంచితినని కొనిన రాగలత సిగ్గుపడి నిలచియుండెను. ముఖము వెలవెల పోవుచుండెను. కొంతసేపటికి తడబడుచు బలవంతముగ పలుకసాగెను. ఎటులనో తనకు రాజశేఖరుని పెండ్లాడ నిష్టమున్నట్లు తెలిపినది.

“రాజపుత్రీ! నిన్ను పెండ్లాడినవానికి సర్వశుభములను దేవుడిచ్చును. అతడెవడైనను పుడమిలో వానిమించిన యదృష్టవంతుడుండడు. కాని నే

ను మీతండ్రిసేవకులలో నొకడను. సామాన్యుడను. ఇట్లుండ నన్ను పెండ్లియాడుట నీకు జెల్లదు. రాజకుటుంబపు మర్యాదకు లోపము. మీగౌరవమునకు లోపము. మీ నాయనగారొప్పరు. ప్రజలు హాస్యముచేయుదురు." అని రాజశేఖరు డనెను.

రాగలత యీపలుకులువిని మిక్కిలి విచారముతో మూర్ఛిల్లెను. రాజశేఖరు డామెను నెమ్మదిగ లేవదీసి మూర్ఛతేర్చెను. "ఇందు కొకయుపాయము చెప్పెదను. రాజు జగజ్జెట్టిమాట గాదనడు. నాయందు జగజ్జెట్టికి ప్రేమ మెండు. నాకుపకారముచేయుట సంతోషదాయకముగ నుండును. కావున నన్నొక శూరునిగజేసి బిరుదుల నొసంగునటుల రాజుతో జగజ్జెట్టి చెప్పవలయును. అప్పుడు శూరుడనై నిన్ను పెండిలియాడుట యొప్పును. నీకొఱకై మీతండ్రిశత్రువులతో బోరాడి వారినిజయించి తగినకానుకల సంపాదించెదను" అని రాజశేఖరుడు చెప్పి యామె నొప్పించి వెడలెను.

6. ఉంగరము:—రాజశేఖరుని యుపాయము ఫలించినది. మరునాడే గొప్పయుత్సవము జఱిగినది. శక్తిపూజలు ఆయుధపూజలు జఱిగినవి. నిండుకొలువులో రాజశేఖరమునకు 'శూరకేసరి' యని బిరుద మీయబడినది. అందుకుదగిన ఆయుధములు, వాహనములు రాజుచేత నొసగబడినవి. వానితోపాటు వాని చెలికాండ్రను గూడ శూరులుగ మన్నించి రాజు వారందఱికిని దన రాజసభయం దాసనముల నిర్ణయించి యిచ్చెను.

ఇట్లుజఱిగిన మరుసటిదినమున శూరకేసరి రాజశేఖరుడు రాగలతయొద్ద కేగినారు. తాను బంగారుపిచ్చుకరీతి పేరునకుమాత్రముశూరకేసరినైయుండుట కిష్టములేదని చెప్పెను. తాను దేశము నలుదిక్కులకు బోయి రాజుశత్రువుల జయించివచ్చి రాజుచే మన్ననల సంపాదించుకొందునని పలికెను.

రాగలత వానికొక యుంగరమునిచ్చి, వాని కేహానియు రాకుండ నా యుంగరము కాపాడునని చెప్పెను. మఱియు, "దీనిని ఎల్లప్పుడును వ్రేలినిడుకొనుము. ఇది నన్ను జ్ఞాపకమునకు దెచ్చుచుండును. నీకు శుభమగును" అని పలికెను.

అంతట రాజశేఖరుడు తక్కిన క్రొత్తశూరులవలె విందులారగించుచు కూర్చుండక, రాజుచే నీయబడిన మేలిగుఱ్ఱమునెక్కి, కత్తి చేతబూని వెడలిపోయెను.

7. దొంగల సంహరించుట:—రాజశేఖరము ఉత్తరముగా బోయి సముద్రతీరమునకు వచ్చెను. అప్పుడే కొందఱుదొంగలు తీరమునకువచ్చి పడవ దిగిరి. ఈతడు వారిని శాంతముగా మాటలాడించి వారలెవరో యెందుకు వచ్చుచుండిరో యడిగెను. వారి నాయకులలో నొకడు "మే మీదేశమును దోచుటకు వచ్చుచున్నారము. ధనములను దోచుకొని యూళ్లను దగులబెట్టుదుము. జనులను జంపుదుము. అక్రూరుడు గర్వించియున్నాడు. ఈదేశమును సుదేశముతో పాటు చేయుదుము. సుదేశము నెట్లు పాడుచేసితిమో మీ రెఱుగుదురా?" యనెను.

ఈపలుకులు వినగానె రాజశేఖరము రోషముగలవాడై కత్తిదూసి వాని తలద్రుంచెను. దొంగలందఱును వానిపైబడిరి. అంతట నతడు భీకరముగ బోట్లాడి వారిలో ననేకులను జంపివేసెను. మిగిలిన నలుగురైదుగురు మాత్రము పాఱిపోయిరి.

తనతండ్రిని జంపిన దొంగలు చచ్చిరని సంతోషించి, వెంటనే తనదేశమునకుబోయి రాజశేఖరము తన తల్లిసంగతి విచారింప నూహించెను. కాని రాగలత యిచ్చిన యుంగరమును జూచి యామెను జ్ఞాపకమునకు దెచ్చికొని మఱలెను. సుదేశము శత్రువుల చేతులలో నున్నది ఒంటరిగ పోవుటవలన లాభము లేదు.

తానుజంపిన దొంగలనాయకుని శిరమునుదీసికొని అక్రూరునియొద్దకు వచ్చి "రాజా! దేవరవారు నన్ను శూరునిజేసినందుకు ఈకానుక నర్పించుచున్నాను." అనిపలికి రాజశేఖరము రాజునకు సంతోషము నొసగెను.

8. విమతుని కుటిలము:—ఒకనాడు రాజు వేటకు వెడలెను. వేటగాండ్రందఱు ముందుజనిరి. రాజును వానిప్రక్కను విమతుడును స్వారిచేయుచు

పోవుచుండిరి. రాజశేఖరుని ఘనతజూచి విమతుడు ఓర్వలేకుండెను. సమయముకనిపెట్టి వానిపై కొండెములుచెప్పి రాజునకు కోపముపుట్టింప జూచుచుండెను. ఈనాడు రాజశేఖరుడు వేటకురాక నగరుననే నిలిచియుండెను. రాగలతయు నతడును నుద్యానమున దిరుగుచుండిరి.

దుష్టాలోచనల జేయువారికి మార్గము దొరకుచునే యుండును. విమతుడు రాజుతో "స్వామీ! రాజశేఖరుడు మీ కుమారితను హరించి మీ రాజ్యమును అపహరింప జూచుచున్నాడు. ఇప్పుడు సయితము నతడు రాగలతతో నుద్యానవనమున నున్నాడు." అని చెప్పెను.

తక్షణమే రాజు ఖడ్గమును దిప్పి, దానిని మెఱుగులు గ్రక్కునట్లు బరగ త్రిప్పుచు నుద్యానమున బ్రవేశించెను. రాజశేఖరుడును రాగలతయు నందుండిరి. కోపావేశముతో "రాజశేఖర! నీవు నా రాజ్యమును విడిచి వెంటనే పొమ్ము! లేదేని నీ ప్రాణములు నిలువవు" అని రాజు కఠినముగ బలికెను.

౭. వీడుకోలు :—రాజశేఖరుడు మారుమాటాడక ఖడ్గపుసాల కేగెను. తన ఖడ్గమును సిద్ధముచేసికొనెను. ఆయుధముల దీసికొనెను. వెడలిపోనున్నాడు. రాగలతయొద్ద శలవుదీసికొనగోరి యామెయొద్ద కేగినాడు. "రాజపుత్రీ! ఏడేండ్లు నేను ఇతరుల రాజ్యమునందుండుదును. ఆపిమ్మట నేనైన వత్తును; లేదా వర్తమానము చేయుదును. ఈ రెండును సంభవింపనియెడల నేను చచ్చినట్లే యెఱుంగుము, నీవు మఱొకనిని పెండ్లియాడుము" అని చెప్పినాడు.

రాగలత యతడు చెప్పినట్లు ఏడేండ్లు వేచియుండుటకు సమ్మతించినది. వాని కింకొక యుంగరము నిచ్చినది. "ఇది నీ వ్రేలియం దుంచుకొమ్ము. ఈ రెండుంగరములను జూచుచుండుము. మొదటిది కాంతితగ్గినా నేను చచ్చితినని తెలిసికొనుము. రెండవది యెఱ్ఱబడినా నేను మఱొకనిని పెండ్లియాడవలసివచ్చెననుకొనుము, ఈ యుంగరములు నీకు భారముగ దోచినా రెంటినిదీసి నట్టేట బాఱవేయుము" అని చెప్పినది.

రాజశేఖరు డొక యానపాత్రము చెప్పెను: "నాగలతా! నేను విన్నావుల వెను, నీ యుద్యానమునందలి కోనేటిలో నా నీడ కనబడునేమో ప్రతిదినము నను జూచుచుండుము. నా నీడ కనబడదా నేను నిశ్చలుడనని భావింపుము. నా నీడ కనబడెనా నేను నిన్ను మఱచితినని తెలిసికొనుము."

ఇట్లు ఒకరికొకరు సెలవు పుచ్చుకొని దుఃఖముతో నిండిన హృదయములతో వారు వేరైరి.

10. రత్నాలదీవి:— రాజశేఖరుడు పోయిపోయి, యొకరోజులో రత్నాలదీవి జేరెను. ఈతడు తీరము చేరగానె ఆ దేశపు రాజు కొడుకులిద్దఱును వీని గలిసికొనిరి. ప్రసంగవశమున వారికి స్నేహము కలిసినది. రాజతనయులు వీనిని దండ్రియొద్దకు దీసికొనిపోయిరి. రాజును వీని యందమును జూచి ప్రేమించినాడు. నీ పేరేమని యడిగినాడు.

"నా పేరు 'శూరకేసరి' యందురని యాతడు పలికెను. రాజునకు సంతోషమయినది.

ఆనాడు విజయదశమి పండుగ. రాజును, బంధువులును స్నేహితులును విందారగింపుచుండిరి. ఆసమయమున నొకభటుడువచ్చి "మహాప్రభూ! ఎవరో మహాశూరు లైదుగురు వచ్చి మన నగరు ముట్టడివేసిరి. వారిలో నొక్కొక్కడు మనయోధులలో మువ్వురితో బోరగలడట. సాహసముగలదేని రమ్మనుచున్నారు" అనిచెప్పెను.

తనభటులందఱిని జేర్చి యైదుగురుని జంపుటయు జయించుటయు సులభమే. అయినను అటుల జేయుట రాజమర్యాదగాదు. ఎవరేని పోరుటకు రమ్మనినయెడల సమానస్థితియందు పోరాడుట ధర్మము. అటుల పోరాడు వారిని బంపకుండుట రాజునకు సిగ్గుకరము. క్రొత్తగావచ్చినవారిని గుఱించి విచారణ చేయగా రాజున కేమియు దోచలేదు. వారు మిగుల బలముగలవారని తెలిసినది.

"మహారాజా! మీసేవకుడుండగా మీకురాజోచనయేలకి నన్నుబంపుడు." అని రాజశేఖరము పలికెను.

11. పోరాటము:—ఆనాటిసాయంతనమున నగరముపైట విశాలస్థలమున శూరకేసరి, దొంగలలోని నాయకునితో బోరసాగించెను. రాజును, మంత్రులు నందఱును వింతగ జూచుచుండిరి. కొంతసేపు మంచి పోరాటము జరిగిన యనంతరము శూరకేసరి జయమునందెను. రెండవవాడు చచ్చినాడు.

ఇదిచూచి మిగిలిన నలుగురును బర్విడిపోవుచుండిరి. రాజుయొక్క యిద్దరుకొడుకులును వారివెంటబడిరి. ఆదుర్మార్గులు మోసగించి రాజుకొడుకులను జంపివేసిరి. ఈసంగతి శూరకేసరికితెలిసి వెంటనే యాదుర్మార్గుల గలిసికొని నల్వురను జంపివేసెను.

రాజు మిక్కిలిగా తనకొడుకులకై చింతించి, శూరకేసరిగూర్చి యిట్లుపలికెను "శూరకేసరీ! నాకొడుకులు చచ్చిరి. నాతరువాత రాజ్యముచేయువారులేరు. నీవే నాతదనంతరము రాజ్యమునేలుము, నాకుమార్తెను వివాహమాడుము."

శూరకేసరి రతనాలదీవిలో నాలుసంవత్సరములుండెను. అంతకాలమును నాగలతకు వర్తమానముంపలేదు. తన నిజస్థితినెవరికిని దెలుపలేదు. నాగలత మిక్కిలి విచారపడుచుండెను. ప్రతిదినమును వర్తమానము వచ్చునేమోయని యెదురుచూచుచుండెను. కోనేటిలో వానిరూపుగాన్పించునేమోయని భీతిలుచు భీతిలుచు ప్రతిదినమును నీటిలో జూచుచుండెడిది. ఆమెతండ్రి యామెను వేరొకరాజునకిచ్చి వివాహముచేయు ప్రయత్నములు జేయుచుండెను. ఇందువలన నాగలతదుఃఖము హెచ్చుచుండెను.

12. వర్తమానము:—ఒకనాటిప్రొద్దున శూరకేసరి వనమునకై స్వారిచేయును బోవుచుండెను. వానికొక పరదేశీయుడు గాన్పించినాడు. వానిని బ్రశ్నింపగా నతడు అక్రూరునినగరమునుండి వచ్చినట్లు తెలిసినది. "నేను రాజశేఖరునిగూర్చి వెదకుచున్నాను. నాగలత కడు దుఃఖస్థితిలో నున్నది. చే

యుంబవలె చెప్పుచుండును. రాబోవు ఆదివారమునాడామెపెండ్లి నిశ్చయింపబడినది. ఒకరాజామెను వివాహమాడును." అని యతడు ప్రసంగవశమున చెప్పెను.

రాగలతస్థితియే రాజశేఖరునకును బట్టినది. ఆతడు పురుషుడగుటచేత దుఃఖము నాపుకొనినాడు. తనవ్రేలినున్న యుంగరముల జూచినాడు. ఒకటి ఎఱ్ఱబడుచున్నది. రెండవది మెఱుగుతగ్గుచున్నది.

అంతట నతడు తనలో "ఈయుంగరము ఎఱ్ఱబడుచున్నది. కావున నీమె మఱొకనిని పెండ్లియాడనున్నది. రెండవది కాంతితగ్గుచున్నది. కావున నామెకు గష్టములుగలిగినవి. అనగా నామె మఱొకనిని పెండ్లియాడ బలవంత పెట్టబడి ప్రాణమువిడువనున్నది. ఆహా! రాగలతా! నీవు కోనేటిలో జాలసార్లు చూచియుందువు. నారూపమును గాంచియుండవు కావుననే నేను బ్రతికియున్నట్లెరుగుదువు. నేను తప్పక చేతనైనసాయము చేసెదను......" అని అనుకొనెను.

"అయ్యా! నీవు పోయి రాగలతికతో నామె తప్పక రాజునే పెండ్లియాడుననియు, రాజశేఖరుడప్పటికి రాగలడనియు చెప్పుము" అని శూరకేసరి వలికి పరదేశీయుని బంపివేసెను ఆపరదేశీయునికి శూరకేసరి మఱేమేమి చెప్పెనో మనకు దెలియదు; చాలసేపు వానితో బ్రసంగించినాడు

13. రాజశేఖరుడు మరలివచ్చుట:—శూరకేసరి తనతో మాటలాడిన పరదేశీయుని బంపివేసి, వనమునకు బోకుండనే నగరునకుబోయెను. రతనాలదీవి రేలికయొద్దకువెళ్లి శూరకేసరి వానికి సాగిలపడెను. తరువాత తనపేరును నూరును దన నిజమగు చరితము నంతయు దెలిపినాడు. రాగలతనుగూర్చియు చెప్పినాడు. "మహారాజా! నేను నీకుజేసిన సేవకుబహుమానము నిమ్ము. రాగలతను నేను బెండ్లియాడుటలో సాయముచేయుము. నాతో సమానుడగు శూరుని నీకల్లునిగ జేసెదను. నీకుమార్తెకుదగిన పెనిమిటిని నాస్నేహితుని నేను గుదిర్చెదను. నాప్రేమకు గురియైయున్న రాగలతను నాకుగూర్చుటకు ద

యయొరించి తోడ్పడుము." అని వేడుకొనినాడు.

రాజును వానిమ్మాటల నంగీకరించి "కుమారా! నీయిచ్ఛవచ్చినటుల గావింపుము. నేను నీకోరికల గాదనను. నీకు వలయు సహాయమును గొనుము," అని ప్రేమతో బలికెను.

14. బైరాగి:—రాజశేఖరుడు వేయిమందియోధులను వారికిదగిన వాహనములను దీసికొని బయలుదేఱెను. అదృష్టవశమున గాలి అనుకూలముగనున్నది వీరినావలు అక్రూరుని రాజ్యమును జేరినవి. తనతోడవచ్చినవారినందఱను నొకవనమునునిలిపి రాజశేఖరుడు ఒక్కఁడే నగరునకై బయలుదేఱినాడు పెండ్లివాద్యములు వినబడుచున్నవి మరుదినమే పెండ్లి రేపుపెండ్లియనగా నొకవిందుజరుగును ఆ విందునందు పెండ్లికూతురు అందఱికిని పానకమును స్వయముగ బోయుట ఆదేశమున నాచారము ఆసమయములందు బైరాగులు మొదలగువారును విందునకుబోయి వేరువేరు స్థలములందు గూర్చుండుట యాచారము

రాజశేఖరునకు ద్రోవలో నొకబైరాగి గాన్పించినాడు ఆతడు రాజనగరునుండి వెడలిపోవుచుండెను ఆతనితో రాజశేఖరుడు ప్రసంగింపగా నతడు "నేను రాజనగరునుండి వచ్చుచున్నాను రాకొమారితె వేరొకని ప్రేమించునట వానిని వలదని బలవంతముగ నామె నింకొక రాజునకుదండ్రియిచ్చుచున్నాడట! అందుచేత రాజపుత్రిక సంతసములేనిదై దుఃఖముతో విందుకువచ్చినవారికి పానకములనిచ్చునట కావుననే నావిందునకుబో నిష్టపడలేదు." అని చెప్పి వెడలిపోవుచుండెను

(సశేషము.)

గుమ్మడికాయల దొంగ.

(గీతములు.)

చదువులన్నియు బాగుగాఁ జదివితినని
విఱ్ఱవీఁగుట తగదన మిత్త్రుఁడొకఁడు
అనగ నాకె బుద్ధిశాలితా గొణఁగు కొనఁగ
దోఁచు గుమ్మడికాయల దొంగవిధము. 25

శాస్త్రీయనుచును గురువులేశదాలువోసగ
గాన నేబండితుఁడనని గర్వపడుదు
రనగనాకగ్రజుఁడు తలయూచి గొణఁగు కొనగ ॥దోచు॥ 26

కులమునకు పెద్దలనుచును గొప్పపేరు
బెట్టుకొని కులగ్రామడుగుదు రెట్టినీతి
యనగ నాకగ్రజుఁడు కోపించి గొణఁగుకొనగ ॥దోచు॥ 27

మద్యపానముచే బుద్ధిమాంద్యముగు న
టందు నెఱిఁగియుఁజేతురు కొందఱుపని
యనగ నాకగ్రజుఁడు ఖిన్నుఁడై గొణగుకొనగ ॥దోచు॥ 28

గొప్పకట్నము గొనివచ్చు కో[illegible]ంత
కాఋనలుపైన రంభయై గానవచ్చు
ననగ నాకగ్రజుఁడు తలయూచి గొణఁగుకొనగ ॥దోచు॥ 29

మురుగు లుంగ్రాలు లేవని మూతిత్రిప్పి
కలిమి లేముల నల్లుఁడు కాంచనేర
డనగ నాకగ్రజుఁడు హాయని గొణఁగుచుండ ॥దోచు॥ 30

పాఠశాలల బాలికల్ పడయఁజాలు
పతకములు వేశ్యలకునీయ బట్టుపడుదు
రనగ నాకగ్రజుఁడు తలయూచి గొణఁగుకొనగ ॥దోచు॥ 31

లంచమున రొక్కమడుగక చంచలాక్షు
లను మనంబునగోరుచు ఘనులమనగ
జెల్లునేయన నాకగ్రజుడు తెల్లవోవ
దోచు గుమ్మడికాయల దొంగ విధము. 32

ఉపనయన మహోత్సవము.

పండిత సన్మానము.

8-4-15 తేది ఉదయం తెనాలిలో బ్రహ్మశ్రీ కొమ్మూరి సాంబయ్యగారి కుమారుని యుపనయన మహోత్సవము జరుపఁబడెను. ఈ యుపనయనమునకు పలుచోట్లనుండి విద్వాంసులును విద్యార్థులును రప్పింపఁబడిరి. సదస్యమునా డుదయము పదిగంటల కుపనయనమందిరము కడు రమణీయముగ నుండెను. జట, ఘన, ఒక ఆశీర్వచనపు పనస, ఒక శ్లోకము చదివి అర్థము చెప్పినవారికిని, సామాన్యముగా నాలుగు పద్యములు రచించి చదివినవారికిని, విద్యాధికులు విద్యార్థులను భేదములేక నందఱికి సమముగా సుమారు మూడురూపాయిలువిలువగల 25 చాపులు నొసఁగఁబడెను. వారందరు ఎంతదూరమునుండి వచ్చిరో విచారించి తానుపోను దారికర్చులును నొసఁగఁబడెను. సాంఘికేతరులను తలకొక అర్థరూపాయి చొప్పున నిచ్చి సత్కరించిరి. మహాజనసభలు ప్రారంభించినపిమ్మట సభాకట్నము మూలనిధికొసఁగబడుచుండెను. గావున సభాకట్నము రు 4-0-0 ల నొసఁగిరి.

విశ్వబ్రాహ్మణులలో జరుపఁబడిన యుపనయనములలో నిది యద్వితీయమైనది. ఈతీరున వివాహములుకూడ జరుపఁబడుట లేదు. బందరులో జమీందారులు వాడరేవువారి వివాహమునమాత్రము శాలువలును దారికర్చులును నొసఁగబడుట జూచితిమి. కాని ఇట్టి శుభకార్యములయందలి సన్మానములు వేఱొకవిధముగా నుండవలయును. జట, ఘన, మున్నగునవి చెప్పినవారికి మొదటితరగతి క్రమముగా రెండు మూడుతరగతుల బహుమానములుండవలయును. అందువలన విద్యాభివృద్ధికి ప్రోత్సాహకరముగా నుండును.

అన్నిటికంటె నానందకరమగు విషయ మొకటిగలదు. వటువు గురులింగాచార్యులు. ఏడు సంవత్సరములు వయస్సుగల బాలుఁడు. వినయము

ఈడుకు దగనముగలవాఁడు. పురోహితులు పటువుచే జెప్పించవలసిన వాక్యములెంతసిగ్ఘ్రములుగను వడిగను నున్నను తప్పిపోకుండ నుచ్చరించెను. పురోహితులు తరిమినటుల జెప్పిరి. అవియును బాలుఁ డుచ్చరించుచు కన్నీరు నించెను. కారణ మడుగగా "నన్ను పురోహితులు బాధపెట్టిర"ని చెప్పెను. ఈవినయము జూనతులకు మహానందము గల్పించెను. బాలుని కాయురారోగ్యములు వృద్ధిపొందునటుల సభ్యు లాశీర్వచించిరి.

బిల్లు.

రజస్వలానంతర వివాహముల బిల్లుపై తమతమ యభిప్రాయముల నివ్వవలయునని కోరుటలో కృష్ణాజిల్లాకలెక్టరు బందరు విశ్వబ్రాహ్మణుల తరపున బ్రహ్మశ్రీ కాకుమాను భీమరాచార్యులుగారికి 16-1-15. తేదీని తెలిపియున్నారు. 3 3-15. తేది బందరులో శ్రీగిరి చన్నబసవయ్యశాస్త్రిగారి యాధిపత్యముక్రింద నొకసభ జరుపఁబడెను. విశ్వబ్రాహ్మణు లందరును చేరిరి. అందు పదునారు రీతివిషయమును చాలసేపు చర్చించిరి. బిల్లును విచారణకై పెట్టినవారు చూపినవానికంటెను సత్కర్మవధర్మములను చూపుచు ఈబిల్లును ఆమోదింపుచున్నారమని మండలాధిపతికి దెలిపిరి.

స్వవిషయము.

ప్రబోధిని అన్ని పత్రికలవంటిది కాదు. కదలలేనివానికి కావలసినన్ని బుద్ధులుండుట సహజము. ఆశకూడ మిక్కుటమే. అది కడుపునిండినవానికి మాత్రము హాస్యాస్పదముగ నుండును. అవయవములన్నియు పూరించి బలసియున్నవాఁడు కురూపిని చూచి రోతఁజెందును. వాస్తవముగా ప్రేమగలవాఁడు తగినటుల దోహదమొనరించి కురూపిని సురూపిగా జేయును. దీని దౌర్బల్యము చూపుటకొకరికి యిలవిగాదు. అయితే అట్టివారు జనసంఘ

మున శ్రేయస్సు స్వాభిప్రాయముగాదు. కాని యితరులకు మేలుచేయుటయు, తాము ప్రతిఫలమ్మునొందుటయు, మనవారు చాలదినములనుండి మఱచియున్నారు. నిజముగా తమకున్న విద్యాధనములను సద్వినియోగము చేయుటగూడ నెరుగరని చెప్పవచ్చును. ప్రబోధిని బాలికయొక్క ధాతుక్షయమునకు కారణమిదియే. వ్యాధి ఒక రూపమున లేదు. మానసికముగను శారీరసంబంధముగను కూడనున్నది. చూపిన మానమును చూపకున్న ప్రాణమును పోవును. అయినను వ్యాధి గుట్టు దెలుపుట మేలు. గతసంవత్సరము దీనికిగల చందాదారులందఱికిని ముందుగా కార్డులువ్రాసి అక్కఱలేకున్న మాకార్యస్థానమునకు దెలుపుడని కోరియున్నాము. అట్లువ్రాసినవారు అయిదారుగురికంటె నెక్కువమందిలేరు. నేటివఱకు వి. పి. లను స్వీకరించినవారి సంఖ్యకంటె త్రిప్పివేసినవారిసంఖ్య మిక్కుటముగ నున్నది. ఇప్పటిసంఖ్య చాలదు. సాంఘికుల యభిమానము చాలదు. ఇప్పటికేడు మహాజనసభలు జఱుపఁబడినవి. పదివండ్రెండు సంవత్సరములనుండి మనసంఘము నవీనోద్యమము గదలుచున్నది. పలువురు సంఘాభివృద్ధికి పాటుపడుచున్నారు. కాని నేటివఱకును ప్రబోధిని మహాజనసభలను శబ్దములను విని యుండనివారుగలరు. అందఱికిని అభిమానము కలుగవలయును. ఆశయ[illegible] వృద్ధిజెందవలయును. క్రమమైనశుద్ధులు, క్రమమైన మర్దనలతో మూఁడునాల్గు పుటములను వేసినరొండల మనకులమున కట్టిగుణములు కలుగునేమో! అంతమాత్రమున నిజమైన యభిమానులు చేరనుటకు వీలుండదు. నిజముగా యభిమానముగల చందాదారులు కొలదిమందిగలరు. గతసంవత్సరమువలెగాక సహాయబలమునొసఁగదలచినవారు తమవాగ్దానములను చెల్లింతురని నమ్ముచున్నారము. చందాదారుల సంఖ్య వృద్ధిగానుండవలయును. అప్పుడుగాని పత్రికవలన సంఘమునకును సంఘమువలన పత్రికకును లాభముకలుగదు. కావున చందాదారులందఱును శ్రద్ధ చేయవలయును. ప్రతిచందాదారును తిరిగి పోరను నమ్మకముగల ఇద్దఱు క్రొత్త చందాదారులను చేర్పవలయును. ఇదిమీకు కర్తవ్యము. ఇందుతో ఫారం పంపియున్నాము. [illegible] చేసి పంపవలయును. ఆదరఖాస్తుదారులను వి. పి. [illegible]టుల ప్రోత్సాహింపవలయును.

నమోదు సంఖ్య...................